ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం । 15 । ఆగస్టు । 2025 । పేజీలు 5


## లారీ దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు

మధ్యప్రదేశ్ ముఠా ముగ్గురు అరెస్ట్

2






# ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం

కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామరెడ్డి ప్రతినిధి ఆగస్టు 14.(ప్రజాజ్యోతి) భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో కలెక్టర్, ఎస్పీలు, పోలీస్ కమీషనర్లు మరింత అప్రమత్తంగా ఉండి ఏవిధమైన ప్రాణ నష్టం, ఆస్థి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, విపత్తుల నిర్వహణ. గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ అధిక వర్షాలు కురిచినా జిల్లాలో ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం సంభవించకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 43 లో లెవెల్ కాజ్వేలు ఉన్నాయని ప్రస్తుతం వాటిపై నుంచి ఎలాంటి వరద నీరు ప్రవహించడం లేదని ముందస్తు చర్యగా పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, గ్రామపంచాయతీ, పోలీస్, రెవెన్యూ అధికారులతో టీమ్స్ ఏర్పాటు చేసి వరద పరిస్థితిని సమీక్షిస్తున్నామని అవసరమైతే ప్రజల రాకపోకలు మరియు వాహనాల రాకపోకలు ఆపివేస్తామని తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలు మరియు మున్సిపాలిటీల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టామ్.. టామ్ వేయించామని, మత్స్యకారులు చేపలు పట్టడానికి వెళ్లకుండా పర్యవేక్షిస్తున్నామని, డిచ్పల్లి లో ఉన్న ఎస్డిఆర్ఎఫ్ బృందాలతో సమన్వయం చేస్తున్నామని, ప్రతి మండలంలో జెసిబి, మరియు టోయింగ్ మిషన్లను అందుబాటులో ఉంచామని, వరద విధులలో పాల్గొనే సిబ్బందికి రెయిన్ కోట్స్, ఇతర సామాగ్రి అందించామని అవసరమైతే బాధితులను తరలించడానికి పాఠశాలలు, గ్రామపంచాయతీ భవనాలు మరియు ఫంక్షన్ హాల్ లో రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, లోకల్ బాడీస్ చందర్ నాయక్, డిపిఓ, సిపిఓ, డిఎంఅండ్ హెచ్ ఓ, ఎస్ఇ ఎలక్ట్రిసిటీ, డీఈవో, జిల్లా వ్యవసాయ అధికారి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కాంతుల్లో కలెక్టరేట్

## స్వాతంత్ర్య దినోత్సవానికి సిద్ధం


కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 14.(ప్రజాజ్యోతి) కామారెడ్డి కలెక్టరేట్ స్వాతంత్ర దినోత్సవానికి ముస్తాబయింది. మువ్వెనల వెలుగులలో సమీకృత కార్యాలయం జిగేల్ మంటుంది. పంద్రాగస్టు సందర్భంగా కలెక్టర్ కార్యాలయానికి మూడు రంగుల విద్యుత్ కాంతులతో ముస్తాబు చేశారు చేశారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవానికి రాష్ట్ర వ్యవసాయ రైతుల సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఉదయం 9:30 నిమిషాలకు స్టేడియంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు ఈ సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.



# కుటుంబ కలహాలతో ఒకరు.. మనస్తాపంతో మరొకరు

### వేర్వేరు చోట్ల ఇద్దరి ఆత్మహత్య





నాగిరెడ్డిపేట్,ఆగస్టు14(ప్రజాజ్యోతి): కుటుంబ కలహాలతో గడ్డి మందు తాగి ఓవ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని ఛీనూర్ గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దాసరి సంజీవులు(47) వ్యవసాయం చేస్తూ జీవనం కొనసాగిస్తుండేవాడని సోమవారం భార్యా భర్తల మధ్య గొడవ జరగడంతో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించగా కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం మెదక్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.దీతో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మరణించాడని,భార్య సావిత్రి ఫిర్యాదులో పేర్కొన్నారు.భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మనస్థాపంతో పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నాగిరెడ్డిపేట్ మండలం తాండూర్ గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సైభార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం తాండూర్ గ్రామానికి చెందిన బోరంచ లచ్చయ్య(20) సంవత్సరం క్రితం బాన్సువాడకు చెందిన లావణ్యతో ప్రేమవివాహం జరిగిందని,రాఖీ పండుగ సందర్భంగా భార్యా భర్తలు ఇద్దరు కలిసి బాన్సువాడ కు వెళ్లారని,అక్కడ ఇద్దరి మధ్య గొడవ జరిగిందని,మృతుని భార్య లావణ్య స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అక్కడి పోలీసులు దంపతులకు కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారు.దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన తాండూర్ గ్రామానికి వచ్చి తన వ్యవసాయ భూమిలో గడ్డి మందు సేవించాడని,గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం ఏల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కిడి వైద్యుల సూచన మేరకు చికిత్స నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని,అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు బుధవారం రాత్రి గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని తల్లి వాసవ్వ ఫిర్యాదులో పేర్కొన్నారు.తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# మళ్లీ వస్తా తప్పు చేస్తే ఊరుకోను

## ఎం ఎల్ ఏ కాటిపల్లి వెంకటరమణ రెడ్డి

భిక్కనూరు ఆగస్టు 14 ప్రజా జ్యోతి బిక్కనూరు మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయల అధికారులతో కామారెడ్డి శాసనసభ్యుడు తాటిపల్లి వెంకట రమణారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించాడు.అన్ని శాఖల అధికారులను వారి శాఖలలో వారు నిర్వహించిన అభివృద్ధి కార్యక్రమాలను, మరియు పనులను, గురించి వారు భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాల వివరాలను అడిగి తెలుసుకున్నాడు.మూడు గంటల పాటు జరిగిన ఈ సుదీర్ఘ సమావేశంలో, ప్రతి గ్రామంలో ఉన్న ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించాడు. .నేను తప్పు చేయను తప్పు చేసేవారిని క్షమించను నేను మళ్ళీ వస్తా అని అధికారులకు హెచ్చరించాడు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మద్నూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 14 డోంగ్లి మండలంలోని లింబూర్ గ్రామపంచాయతీ పరిధి లోని వాడి గ్రామం నందు తాసిల్దార్ మరియు మండల గిర్దవర్ ఇద్దరు కలిసి భారీ వర్షాల కారణంగా జిల్లా కలెక్టర్ మరియు సబ్ కలెక్టర్ యొక్క ఆదేశాల మేరకు గురువారం భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో సంబంధిత గ్రామపంచాయతీ ట్రాక్టర్ లోపల ప్రయాణం చేస్తూ భారీ వర్షాలు కురుస్తున్న కూడా లెక్కచేయకుండా గ్రామాన్ని సందర్శన కొరకు ట్రాక్టర్ మీద వెళ్లి వారి యొక్క యోగక్షేమాలు తెలుసుకొని సలహా సూచనలు తీసుకొని వారి యొక్క సమస్యలు విని కూరగాయలు కిరాణా సామాను మరియు సంబంధిత సరుకులు ఉన్నాయా లేవా లేనుచో భారీ వర్షాలు ఉన్నందున ముందు జాగ్రత్తగా ప్రస్తుతం వాగులో నీళ్లు నేనందున ఇప్పుడే వెళ్లి మూడు రోజులకు సరిపోయే సరుకులు తీసుకొని రమ్మని సలహా ఇవ్వడం జరిగింది ఎవరికైనా ఇల్లు కూలిపోయే పరిస్థితి ఉంటే సంబంధిత ప్రభుత్వ సంబంధించిన బిల్డింగులు ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వం చేర్పడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఇట్టి విషయంలో ఎవరైనా సమస్యలు ఉంటే సంబంధిత తాసిల్దార్ ఫోన్ నెంబర్ లేదా కంట్రోల్ రూమ్ నంబర్ కు ఫోన్ చేయగలరని చెప్పడం జరిగింది మరియు ఇట్టి విషయాలు అన్ని చెప్పిన తర్వాత ఇట్టి సమస్యలను విని సంబంధిత బాన్సువాడ సబ్ కలెక్టర్ ఇట్టి విషయాన్ని ఫోన్లో వెంటనే తెలపడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ మరియు మండల గిర్దవార్ సాయిబాబా పాల్గొనడం జరిగింది.



## కుట్టుమిషన్‌ల పంపిణీ

రాజంపేట ఆగస్టు 14 (ప్రజా జ్యోతి) రాజంపేట మండలంలోని కొండాపూర్ గ్రామంలో గురువారం గ్రామ స్వరాజ్య సంస్థ ఆధ్వర్యంలో ఐకేపీ ఏపీఎం రాజిరెడ్డి, చేతుల మీదుగా 30 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమంలో భాగంగా 50% సబ్సిడీతో ఈ మిషన్లు అందజేశారు. కామారెడ్డి జిల్లా మేనేజర్ వెంకటలక్ష్మి, మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్య సంస్థ ద్వారా మహిళలకు కుట్టు శిక్షణ, బ్యూటీషన్, ఫ్యాషన్ డిజైనింగ్ వంటి కోర్సులు అందించబడుతున్నాయని, ఇవి మహిళా నైపుణ్యాలను పెంపొందించడంలో, స్వయం ఉపాధి సాధనలో తోడ్పడతాయని తెలిపారు. ఈ శిక్షణలతో పాటు ఉద్యోగావకాశాల కోసం జాబ్ ప్లేస్‌మెంట్లు మరియు లింకేజీ గ్రూప్స్ ఏర్పాటవుతున్నాయని పేర్కొన్నారు. ఇంకా 30 రోజులపాటు కుట్టు మిషన్ శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షులు లక్ష్మి, గ్రామ సెక్రటరీ శ్రీజ, రాజంపేట మండల ట్రైనర్ పద్మ, ఐకేపీ వోఏలు, జిల్లా టెక్నీషియన్ స్వామి, శిక్షణలో పాల్గొన్న మహిళలు తదితరులు హాజరయ్యారు.

## గర్భిణులకు వైద్య పరీక్షలు



రాజంపేట ఆగస్టు 14 (ప్రజా జ్యోతి) రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం అమ్మఒడి కార్యక్రమంలో భాగంగా రెండో కాన్పు చెకప్ నిర్వహించినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ విజయ మహాలక్ష్మి తెలిపారు. గర్భిణీలకు పూర్తి స్థాయి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు అందజేశామని ఆమె పేర్కొన్నారు. గర్భిణీలు ప్రతి నెల క్రమం తప్పకుండా వైద్యులను సంప్రదించి, సూచించిన మందులు వాడాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సంగీత, సూపర్వైజర్ మంజూర్, స్టాఫ్ నర్స్ ఇందిరా, ఎఎన్ఎమ్ యాదమ్మ, చంద్రకళ, చాంద్ బిబి, నాగలక్ష్మి, ఆశా కార్యకర్తలు, గర్భిణీలు పాల్గొన్నారు.

3

## పాపన్న జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 14.(ప్రజాజ్యోతి) కామారెడ్డి,బహుజన విప్లవ వీరుడు, గోల్కొండను ఏలిన బహుజన చక్రవర్తి, గౌడ బిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఆగస్టు 18న రాష్ట్ర ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని జై గౌడ్ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోల మురళి గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడారు. పాపన్న గౌడ్ బహుజనుల హక్కుల కోసం చేసిన పోరాటం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమైందని, ఆయనకు గౌరవార్థం హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే, పాపన్న గౌడ్ వీరగాథలను పాఠ్యపుస్తకాలలో చేర్చడం ద్వారా కొత్త తరానికి ఆయన త్యాగ స్ఫూర్తి చేరవేయాలని సూచించారు. "బహుజనుల గౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన ధీరుడి జయంతి రోజున ప్రభుత్వం గౌరవం తెలపాలి" అని రంగోల మురళి గౌడ్ అన్నారు.





## మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

నిజాంసాగర్ ప్రజాజ్యోతి ఆగస్టు 14 జుక్కల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే హన్మంతు షిండే జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. నిజాంసాగర్ మండలంలోని బ్రాహ్మణపల్లి శివారులో గల అంజనాద్రి క్షేత్రంలో నియోజకవర్గ అన్ని మండలాల నాయకులతో కలిసి ఆయన జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.. ముందుగా ఆయన జన్మదిన సందర్భంగా ముఖ్య నాయకులతో కలిసి ఆలయంలో పూజలు చేశారు. జుక్కల్ నియోజకవర్గం ప్రజలు బాగుండాలని ఆ దేవున్ని ఈ సందర్భంగా వేడుకున్నాడు. జన్మదిన వేడుకలకు జుక్కల్ నియోజకవర్గ టిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, యువకులు పెద్ద ఎత్తున తరలి రావడం నాకు ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. నియోజకవర్గ టిఆర్ఎస్ శ్రేణుల సమక్షంలో ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం జన్మదిన వేడుకల్లో ఉమ్మడి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ దఫెదర్ రాజు, నిజాంసాగర్ మండల టిఆర్ఎస్ సీనియర్ నాయకులు దుర్గా రెడ్డి, గంగారెడ్డి, సత్యనారాయణ, విట్టల్, మాజీ ఎమ్మెల్యే కు శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ అన్ని మండలాల టిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, యువ నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హర్ ఘర్ తిరంగా

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 14. 79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రతి ఇంటిపైన జాతీయ జెండా నీ కట్టి దేశభక్తిని చాటుకోవాలని దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు ఇవ్వడం జరిగింది ఆయన పిలుపుమేరకు గురువారం బాన్సువాడ పట్టణంలో బిజెపి బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలోహర్ ఘర్ తిరంగా నిర్వహించి ఇంటి ఇంటికి.షాపు లలో జాతీయ జండాలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ మోహన్ రెడ్డి బిజెపి పట్టణ అధ్యక్షుడు రంగారెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి ఉమేష్ పట్టణ ఉపాధ్యక్షుడు గజన మహేష్ సిద్ధి బాల్రాజ్ రామకృష్ణ పట్టణ కార్యదర్శి సాయి. ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు చీకట రాజు సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ శంకర్ బిజెపి నాయకులు అశ్విన్ విశాల్ సురేష్ దత్తు నాగరాజు బాలు సుధాకర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## అలాయ్, బలాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 14. (ప్రజాజ్యోతి) ఈనెల 27వ తేదీన నిర్వహిస్తున్న భారత రాజ్యాంగ పరిరక్షణ బహుజన అలాయ్, బలాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ దోమకొండ మండల కేంద్రంలో వాటి కరపత్రాలను గురువారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తీగల తిర్మల్ గౌడ్,అబ్రబోయిన స్వామి, ఐరనీ నరసయ్య, నిమ్మ శంకర్ , సీతారాం మధు , ఆహ్వానించినవారు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము జిల్లా అధ్యక్షులు బొంద రాజ్ కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టెంకి బాల్ రాజు,జిల్లా గౌరవ అధ్యక్షులు గ్యార చంద్రం,బీబీపేట్ మండల అధ్యక్షులు పరకాల రవి, బీబీపేట్ మండల ఉపాధ్యక్షులు రొడ్డ రాజులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో తీరంగా ర్యాలీ

బిక్కనూరు ఆగస్టు 14 (ప్రజా జ్యోతి) భిక్కనూరు మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ ఆధ్వర్యంలో 78వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని, తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని అన్ని వీధులలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం భిక్కనూరు మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటింటికి తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేసి భారతదేశా ఐక్యతను చాటాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అత్తిలి తిరుమలేష్, పొన్నాల రంజిత్, జిల్లా కార్యదర్శి బసవరెడ్డి ,యాదగిరి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి , పిట్ల రాజయ్య, విలాస్ రెడ్డి, నరసయ్య ,మహేందర్రెడ్డి, అనిల్, గ్రామ అధ్యక్షులు, మరియు జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి ఆగస్ట్ 14 బీబీపేట మండలంలోనీ తుజాల్పూర్ గ్రామంలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తుజాల్పూర్ లోని పల్లె దవఖానను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధికి సంబంధించి ఎటువంటి వ్యాధులు ప్రబలకుండా ఉండాల్సినందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ జ్వరాలు వచ్చే అవకాశం ఉందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎవరు బయటకు వెళ్లకుండా ఇంటిలోనే ఉండాలని అత్యవసరం ఉంటేనే తప్ప బయటకు వెళ్లి పనులు చేసుకోవాలని చెప్పారు. వర్షం కురిసే సమయంలో పాత ఇల్లు గాని కూలిపోయే ఇల్లు గానే ఉంటే అక్కడి నుండి వేరే దగ్గర కు వెళ్లాలని సూచించారు. అత్యవసర సమయంలో తప్ప బయటకు వెళ్లరాదని ప్రజలందరూ జాగ్రత్త గా ఉండాలని సూచించారు. ఈ మూడు రోజులు భారీ వర్షాలు పడతాయని అందరు ఫీల్డ్ సిబ్బంది అప్రవృతంగా ఉండి ప్రజలకు సేవలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. కుంటలు డ్రైనేజీ లలో ఎక్కడ నీరు ఆగకుండా చూడాలని అలాగే వీధులలో బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమలు రాకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. తర్వాత మందాపూర్ సమీపంలో గల ఎడ్ల కట్ట వాగును పరిశీలించడం జరిగింది. రాబోయే 24 గంటల్లో భారీ వర్షం ఉన్నందున ఇట్టి వంతెన పై రాకపోకలను క్లోజ్ చేయవలసిందిగా సూచించారు. ఇట్టి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పూర్ణచంద్ర కుమార్ మండల రెవెన్యూ అధికారి గంగాసాగర్, ఎస్సై ప్రభాకర్, బీబీపేట ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ శిరీష మరియు సిబ్బంది ఆశ వర్కర్లు ఫీల్డ్ అసిస్టెంట్ లు ప్రజలు పాల్గొన్నారు.



## సదస్సును జయప్రదం చేయండి : సిపిఎం

భిక్కనూరు ఆగస్టు 14 (ప్రజా జ్యోతి) బిక్కనూర్ మండల కేంద్రంలో ఇళ్ల స్థలాల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొత్త నరసింహులు మాట్లాడుతూ..కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 19న ప్రపంచ మేధావులలో ఒకరైనటువంటి పార్లమెంటు సభ్యుడు సిపిఎం ఆల్ ఇండియా మాజీ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి వర్ధంతి సందర్భంగా జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కేంద్రంలోని కళాభారతిలో ఈనెల 19న ఉదయం 11 గంటలకు నిర్వహిస్తామని, దీనికి సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ ,రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ వెంకట్రాములు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని ,ఈ సభకు ఈ జిల్లాలోని మేధావులు ,విద్యార్థులు, రైతులు ,కార్మికులు, కర్షకులు, ఇండ్ల స్థలాల సాధన సమితి సభ్యులు, భూసాధన సమితి సభ్యులు, పోడుభూమి రైతులు, బీడీ కార్మికులు, హమాలీలు, అసంఘటిత రంగ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

## సొసైటీ పాలకవర్గాల పదవీకాలం నేటితో ముగింపు




భిక్కనూరు ఆగస్టు 14( ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లాలో 55 సహకార సంఘాలు ఉన్నాయి.వాటికి 2019లో ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించగా,వారి పదవీకాలం ఫిబ్రవరితో ముగిసింది.ఆరు నెలల పాటు సొసైటీ ల పాలకవర్గాల పదవి కాలాన్ని పొడిగించింది.దీంతో సొసైటీ పాలకవర్గాల పదవీకాలం గురువారంతో పూర్తి కానుంది.మళ్లీ ఎన్నికలు నిర్వహిస్తారా?లేక పదవీకాలం పొడిగిస్తారా? అనేదానికోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు.



## బేజగం చెరువు తండాకు పంచాయతీ భవన నిర్మాణం చేపట్టాలి

నాగిరెడ్డి పేట్,ఆగష్టు14(ప్రజాజ్యోతి): బేజగం చెరువు తాండ గ్రామాపంచాయితీకి మంజూరైన నూతన గ్రామపంచాయితీ భవన నిర్మాణంను తాండలోనే నిర్మించాలని గ్రామస్థులు గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ప్రభాకర్ చారీకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బేజగం చెరువు తండా,ఎర్రకుంట తండాలను కలుపుకొని ఉన్న బేజగం తండా గ్రామా పంచాయితీ భవన నిర్మాణాన్ని ఎర్రకుంట తండా గ్రామస్థులు అడ్డుకుంటున్నారని,గత 12 సంవత్సరాలుగా గ్రామా పంచాయితీ పాలనా బేజగం చెరువు తండాలోనే కొనసాగుతుందని,బేజగం చెరువు తాండ గ్రామా శివారులోని 171 సర్వే నెంబర్ లో గ్రామా పంచాయితీ భవన నిర్మాణం చేపడుతుంటే ఎర్రకుంట తండా గ్రామస్థులు అడ్డుపడుతున్నారని,దాంతో భవన నిర్మాణ పనులను నిలిపివేశామని,గ్రామ పెద్దల సమక్షంలో చర్చించిన సమస్య పరిస్కారం కాలేదని,ఈ నూతన భవన నిర్మాణం ఎక్కడ అయితే మంజూరు అయిందో అక్కడ నిర్మాణం చేపట్టేలా అధికారులు చర్యలు చేపట్టాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తులస్య ,పకీర ,కిషన్,సాయిలు,రాము,గోప్యా,ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్సాహంగా 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ

గాంధారి ఆగష్టు 14(ప్రజాజ్యోతి) జాతీయ పతాకాల రెపరెపలు, దేశభక్తి నినాదాలతో గాంధారి మండల కేంద్రంలో ఉత్సాహంగా సాగింది.బీజేపీ మండల అధ్యక్షుడు మధుసూదన్ రావు నాయకత్వంలో గురువారం నాడు 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీ ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ పౌరుల మధ్య ఐక్యతను పెంపొందించడం, ప్రతి ఒక్కరిలో దేశభక్తిని రగిలించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు ఏటా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ పోతంగల్ కిషన్ రావు, ఎస్టీ మోర్చా రాష్ట్ర నాయకులు మోజీరామ్ నాయక్, మండల ఉపాధ్యక్షులు మాణిక్ రావు, సీనియర్ నాయకులు బాల అర్జున్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రాంసింగ్, భాస్కర్ రావు, గోవర్ధన్ సంజీవులు, సాయిలు, శ్యామ్ సుభాష్ తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జిల్లా భూ సదస్సును జయప్రదం చేయండి..

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మోతిరాం నాయక్ పిలుపు..**

గాంధారి ఆగష్టు 14(ప్రజాజ్యోతి) గాంధారి మండల కేంద్రంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో మోతిరాం నాయక్ మాట్లాడుతూ, ఆగష్టు 19న జిల్లా కేంద్రంలో జరిగే భూ సదస్సుకు సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీతో పాటు పార్టీ ముఖ్య నాయకులు హాజరవుతారని తెలిపారు. జిల్లాలో పేదల భూములు అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లకుండా, దళితులు మరియు గిరిజనుల భూములను అటవీ అధికారులు ధ్వంసం చేయకుండా పోరాటం చేసేందుకు ఈ సదస్సు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ప్రభుత్వ భూములను పేదలకు దక్కేలా, సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు ప్రభుత్వ మెడలు వంచి పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రకాష్ నాయక్, మండల సిపిఎం నాయకులు సరాప్ కిషన్ రావు, మధు, రాజయ్య పాల్గొన్నారు.



## లారీ దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు

### మధ్యప్రదేశ్ ముఠా ముగ్గురు అరెస్ట్

కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 14.(ప్రజాజ్యోతి) గత నెల తేదీ.11.07.2025 నాడు ఉదయం కామారెడ్డి జిల్లా లోని దేవున్పల్లి పోలీసు స్టేషన్ పరిదిలోని, ఎన్ హెచ్-44 రోడ్డుపైన కొందరు వ్యక్తులు బైక్ పై వచ్చి, నిజామాబాదు వైపు వెళ్తున్న రన్నింగ్ లారీ కంటైనర్ లోకి చొరబడి ఫోన్ లు మరియు హెడ్ సెట్ లు దొంగిలించిన విషయమై దేవునిపల్లి పోలీస్ స్టేషన్నందు (సిఆర్ నెంబర్.350/2025 యు/ సీయర్ 309(2), 309(4 బి ఎన్ ఎస్) నమోదు అయిన ఫిర్యాదు నిమిత్తం ఇట్టి కేసులో ఎస్పీ కామారెడ్డి ఉత్తర్వుల మేరకు ఏఎస్పి. కామారెడ్డి అట్టీ కేసులను చేధించుటకై రెండు,స్పెషల్ టీమ్ లను ఏర్పాటు చేసి దర్యాప్తు వేగవంతంగా చేసి, అట్టి దొంగతనం చేసిన అంతరాష్ట్ర ముఠాలో గల ఐదుగురిలో ముగ్గురిని పట్టుకోవడం జరిగినది. వారిని విచారించగ హైవే రోడ్డుపైన వెళ్తున్న రన్నింగ్ లారీని పరిశీలించి అట్టి లారీని వెనకాలే బైక్ పైన ఫాలో అయ్యి, బైక్ పై లారికి దెగ్గరగా వెళ్లి, కంటైనర్ లారీ యొక్క సీల్ లను కట్టర్ల తో సీల్ కట్ చేసి, లారిలోకి చొరబడి లారిలోని విలువైన మొబైల్స్ మరియు హెడ్ సెట్స్ లను దొంగిలించారు, లారీ డ్రైవర్ లారీ ఆపగా, వెంటనే చాకుతో లారీ డ్రైవర్ ను బెదిరించినారు, ఇదివరకు కూడా దొంగతనం కేసుల్లో చాలా సార్లు జైళ్లకు వెళ్ళి వచ్చారు. హైవే రోడ్డుపైన రన్నింగ్ లారీనలనే టార్గెట్ చేసి అందులోకి చొరబడి అందులో నుండి విలువైన వస్తువులను, మొబైల్ ఫోన్ లను దోచుకుంటున్నట్లుగా ముఠా సభ్యులు వారు చేసిన నేరాన్ని అంగీకరించినారు.అట్టి ముఠా సభ్యుల మధ్యప్రదేశ్ రాష్ట్రం దివాస్ జిల్లాకు చెందిన %ూ%1) ప్రదీప్ హుడా, %ూ%2) విమల్ సిసోడియా, %ూ%3) రితిక్ ఝూంజ, %ూ%4) మాల్వియా దీపక్ కుమార్, %ూ%-5 దేవి సింగ్ సిసోడియా, నెం.1, బేర కంజర్, పీపల్ రావల్, దేవాస్ జిల్లా, మధ్య ప్రదేశ్ రాష్ట్రం అట్టి ముఠా సభ్యులలో ఐదుగురిలోని ముగ్గురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 3 మొబైల్ ఫోన్ లు, ఒక బైక్, దాడి చేయడానికి ఉపయోగించే ఒక చాకు మరియు నేరం చేయునప్పుడు సీల్ కట్ చేసే చిన్న కట్టర్ ఒకటి స్వాధీనపర్చుకొనైనది. అట్టి పరారీలో ఉన్న మిగిలిన ఇద్దరు నిందితులను పట్టుకోవడానికి టీమ్ ను ఏర్పాటు చేయడం జరిగినది.

పరారీలో ఉన్న నిందుతుల వివరాలు: 1) ప్రదీప్ హుడా, 2) విమల్ సిసోడియా స్వాధీన పరుచుకున్న వస్తువులు: ఒక పల్సర్ బైక్, 2. ఒక చాకు 3.మూడు మొబైల్ ఫోన్స్, 4.ఒక కట్టర్ ఇట్టి కేసు దర్యాప్తులో పాల్గొని హైవే పై దారి దోపిడి కేసులని ఛేదించిన కామారెడ్డి రూరల్ సీ.ఐ.ఎస్ రామన్, దేవునిపల్లి ఎస్సై బి.రంజిత్, మాచారెడ్డి ఎస్సై అనిల్ కుమార్, పిసిఎస్ రవికిరణ్, రామస్వామి, అరుణ్, బందగిస సిసిఎస్ సిబ్బంది శ్రీనివాస్, లక్ష్మీకాంత్ మరియు పి.ఎస్ సిబ్బందిని కామారెడ్డి సబ్ డివిజనల్ పోలీసు అధికారి చైతన్య రెడ్డి మరియు జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.



# గోదాంను ప్రారంభించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి

బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 14. బాన్సువాడ గ్రామీణ మండలం బుడిమి గ్రామంలో 26.50 లక్షల రూపాయల (ఎస్ డి ఎఫ్ %c% సొసైటీ)నిధులతో నిర్మించిన బుడిమి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువుల గోదాంను ప్రారంభించిన , బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర అగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు పాల్గొన్న బుడ్మి సొసైటీ అధ్యక్షులు గంగుల గంగారాం ,వడ్డే శ్రీధర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.





## విద్యార్థులకు టై బెల్టులు వితరణ చేసిన కాంగ్రెస్ నాయకుడు

నాగిరెడ్డిపేట్,ఆగస్టు14(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట మండలంలోని గోలిలింగాల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలకు 62 మంది విద్యార్థులకు గురువారం గ్రామా కాంగ్రెస్ నాయకుడు సురేందర్ గౌడ్ టై బెల్టులను వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి జ్ఞానాన్ని పొంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాలకు క్రమం తప్పకుండా వచ్చి క్రమశిక్షణతో కూడిన విద్య ఆటలు పాటలు నేర్చుకొని అన్ని రంగాల్లో రాణిస్తూ పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పెద్ద మనసుతో టై బెల్టులు వితరణ చేసినందుకు ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవయ్య,ఉపాధ్యాయులు చంద్రమోహన్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## బీమా చేసుకోండి ధీమాగా ఉండండి

ఎల్లారెడ్డి ఆగస్టు- 14(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి మండలంలోని మత్తమాల గ్రామంలో ఎస్బీఐ ఎల్లారెడ్డి, ఎస్ఎస్టీ స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో జనసురక్ష క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్బీఐ ఎల్లారెడ్డి శాఖ ఫీల్డ్ అసిస్టెంట్ సనత్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ మన గ్రామంలో 18 సంవత్సరాలు నిండిన బ్యాంకు ఖాతా కలిగిన ప్రతీ ఒక్కరు,పీఎంజేజేబీకె,ఏపీవై ఇన్సూరెన్స్‌ను తప్పకుండా చేసుకోవాలి, వీటిద్వారా పేద మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా వుంటుంది,కేవలం 20 రూపాయలతో 2లక్షలు వచ్చేటువంటి పథకం మరెక్కడా లేదు, ఏ ప్రైవేటు సంస్థలలో కూడా ఇంత తక్కువ ప్రీమియం లేదు,మన ముందు తరాలకు మనం ఆర్థిక భరోసాను అందించాలి మరియు మా కౌన్సిలర్లు మన్నె క్రిష్ణ, జోడు లక్ష్మణ్ లు ఆర్థిక అక్షరాస్యతపై అనగా బ్యాంకులలో అందించే సేవలపై బ్యాంకు ఖాతాలను సక్రమంగా వినియోగించుకోవడం వలన కలిగేటటువంటి ప్రయోజనాలపై పొదుపు చేయటం వల్ల కలిగేటటువంటి ఉపయోగాలను సైబర్ మోసాల బారిన పడకుండా మనం ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి వాటితో పాటు ఈ ప్రజా ప్రయోజక పథకాలను మీకు ఎల్లవేళలా మీ గ్రామానికి వచ్చి సేవలందిస్తారని వీరి సేవలు గ్రామ ప్రజలందరూ వినియోగించుకోవాలని చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ కౌన్సిలర్లు మన్నె కృష్ణ జోడు లక్ష్మణ్, మహిళలు గ్రామ పజలు పాల్గొన్నారు.



## రైతులకు వ్యవసాయ అధికారి సూచనలు



గాంధారి, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి) రాబోయే నాలుగు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ అధికారి రాజా లింగం సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారీ వర్షాల కారణంగా పంట పొలాల్లో పిచికారీ మందులు, ఎరువులు వేయడం తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలన్నారు. పంట పొలాల్లో మురుగునీటి కాలువలు ఏర్పాటు చేసుకోవాలని, భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో పొలం నుండి నీటిని వెంటనే బయటకు పంపించాలని ఆయన రైతులకు సూచించారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా ఆయన వివరించారు. విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలి. చెరువులు, నీటి కుంటలకు మరియు విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలి. చెట్ల కింద నిలబడకూడదు. పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల కింద ఉంచకూడదు. ఈ సూచనలను పాటించి రైతులు తమ పంటలను మరియు తమను తాము సురక్షితంగా ఉంచుకోవాలని వ్యవసాయ అధికారి రాజా లింగం కోరారు.

## పట్టణంలో తిరంగా యాత్ర

ఎల్లారెడ్డి... భారతీయ జనతా పార్టీ ఎల్లారెడ్డి పట్టణ శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రాజేష్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హర్ ఘర్ తీరంగ యాత్రను పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశభక్తితో సమయానికి హాజరు కావడం దేశభక్తికి నిదర్శనం అన్నారు. ఒక స్ఫూర్తిదాయకమైన వేడుకగా నిలిచిందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు సింధు విద్యానిచ్చినంగా దేశ సైనికు ల పరాక్రమంపై గర్వంతో ప్రతి ఒక్కరూ మన ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి మన దేశ భక్తి చాటుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అగల్ దివిటీ రాజేశ్,జనరల్ సెక్రటరి కుచులకంటి,శంకర్ ,మాజీ ఎంపీపీ నక్క గంగాధర్ ,సీనియర్ నాయకులు,బాల్ రాజ్, సత్యం,సాయిలు మాజీ అద్యక్షులు,సతీష్, ,పట్టణ ఉపాధ్యక్షులు, కాశీనాథ్ అల్లం,పండరి,కార్యదర్శి,బంజపల్లీ,శివకుమార్, కోశాధికారి,గజనంద్, మహిళా, మోర్చ అధ్యక్షురాలు, సుజాత, యువ నాయకులు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## గంగమ్మ వాగును పరిశీలించిన ఎస్పీ

రామారెడ్డి ఆగస్టు 14 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని గంగమ్మ వాగు ను సందర్శించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాలతో ఇబ్బందులు ఉన్నవారు డయల్ 100 లేదా కంట్రోల్ రూమ్ 08468-220069 కి కాల్ చేసి సహాయం పొందాలని తెలిపారు. 24/7 పోలీస్ సేవలు అందుబాటులో ఉంటాయని, అన్ని విభాగాలతో సమన్వయంతో అధికారులు విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై లావణ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## హెూటళ్లు, రెస్టారెంట్లపై సివిల్ సప్లై అధికారుల దాడులు

### సిలిండర్లు స్వాధీనం



కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 14.(ప్రజాజ్యోతి) గురువారం ఉదయం జిల్లా పౌర సరపరాల అధికారి కామారెడ్డి మల్లి ఖార్జున బాబు ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో గృహ సంబంద గ్యాస్ సిలిండర్ లను వాణిజ్య అవసరాలకు వాడుతునరనే సమాచారం మేరకు జిల్లా సహాయ పౌర సరపరాల అధికారి కామారెడ్డి అధ్వర్య0 లో రెండు టీమ్ లు జిల్లా కేంద్రంలో పలు టిఫిన్ సెంటర్లు, రెస్టాటరెంట్లు బేకరీ మరియు హెూటల్స్లో తనిఖీలు నిర్వహించి అక్రమంగా గృహ సంబంద గ్యాస్ సి0లిండర్ లను వాణిజ్య అవసరాలకు వాడుతున్న కారణంగా 53 గృహ సంబంద గ్యాస్ సి0లిండర్ లను జప్తు చేయడం జరిగి0ది మరియు నిర్వహకుల పై 6-%ూ% కేసులు ఎల్పిజి కంట్రోల్ ఆర్డర్, 2000 క్రింద నమెదు చేయడం జరిగి0ది. గృహ సంబంద గ్యాస్ సి0లిండర్ లను వాణిజ్య అవసరాలకు వాడకూడదని కచ్చితంగా వాణిజ్య సి0లిండర్లను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు, లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకోబడును. ఈ తనిఖీలో జిల్లా సహాయ పౌర సరపరాల అధికారి స్వామి, డిటి, (సి ఎస్) లు సురేశ్, కిష్టయ్య , ఖలీద్, ఖాజా శరీఫ్ మరియు తిరుపతి లు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు వ్యాయామం తప్పనిసరి

ఎల్లారెడ్డి ఆగస్టు- 14(ప్రజా జ్యోతి) ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగ చిన్నారులకు ప్రతి రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయిస్తే దివ్యాంగుల్లో మార్పు వస్తుందని ఫిజియోథెరపీ వైద్యులు జి. అరుణ్ కుమార్ అన్నారు. గురువారం ఎల్లారెడ్డి పట్టణంలోనీ స్థానిక భవిత భవనంలో తెలంగాణ సర్వ శిక్షాభియాన్ వారి సహిత విద్యలో భాగంగా ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న ఉచిత ఫిజియోథెరపీ శిబిరంలో దివ్యాంగ చిన్నారులకు ఫిజియోథెరపీ చికిత్సలు అందజేశారు. ఈ సందర్భంగా 7 మంది దివ్యాంగ చిన్నారులకు వారి తల్లితండ్రుల సమక్షంలో చేయించాల్సిన వ్యాయామ పద్ధతులను ఫిజియోథెరపీ వైద్యులు ప్రత్యక్షంగా చేసి చూయించారు. తాను చూపించి చేయించిన విధంగా దివ్యాంగ చిన్నారులకు ఇంటి వద్ద ఉదయం, సాయంత్రం క్రమం తప్పకుండా వ్యాయామం చేయించడం ద్వారా దివ్యాంగుల్లో తప్పకుండా మార్పు వస్తుందని అన్నారు. ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఈ ఉచిత ఫిజియోథెరపీ శిబిరాన్ని ప్రత్యేక అవసరాలు కలిగిన దివ్యాంగ చిన్నారులు ఉన్నటువంటి తల్లితండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్నారుల్లో ప్రాథమిక దశలో స్వల్ప వైకల్యాన్ని గుర్తించి నట్లైతే ఫిజియథెరపీ ద్వారా పూర్తిగా నయం చేయవచ్చని అన్నారు. ఈ ఫిజియోథెరపీ శిబిరంలో ఐఈఆర్పి లు వెంకటేష్, తో పాటు దివ్యాంగ చిన్నారుల తల్లితండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## మహనీయుల స్ఫూర్తి ఎంతో అవసరం

### చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి.



నిజామాబాద్ రూరల్, జక్రాన్ పల్లి,ఆగస్ట్ 14: ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్ నియోజకవర్గం జక్రాన్ పల్లి మండలం అర్గుల్ గ్రామంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆవిష్కరించారు. అలాగే గ్రామంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన లు చేశారు. చాకలి ఐలమ్మ విగ్రహం ఆవిష్కరణ అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చాకలి ఐలమ్మ విగ్రహం పెట్టడం ఎంతో సంతోషం ఉందని, తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ కృషిని కొనియాడారు. మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం వల్ల భావితరాలకు స్ఫూర్తినిస్తాయని అన్నారు. అర్గుల్ గ్రామంలో ఎంతోమంది మేధావులు ఉన్నారని, ఈ ప్రాంతం రాజకీయంగా ఎంతో ముందుందని అన్నారు. రజక సంఘ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని, విగ్రహం ఏర్పాటుకు కృషిచేసిన రజక సంఘం వారికి అభినందనలు తెలిపారు. అర్గుల్ గ్రామంలో ఎస్సీ వాడకు 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు కోసం శంకుస్థాపన చేశారు. ప్రాథమిక సహకార సంఘం గోదాం నిర్మాణం కోసం 20 లక్షల నిధులు తో శంకుస్థాపన చేశామని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య సెంటర్ భవనం నిర్మాణం కొరకు 20 లక్షల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేయడం జరిగిందని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి ఇప్పటివరకు అర్గుల్ గ్రామానికి 1,06,75,000 నిధులను కేటాయించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ ముని మనుమరాలు శ్వేత ఐలమ్మ, సభ అధ్యక్షులు నిమ్మ గిరి విద్యా సాగర్, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గంగారెడ్డి, మాజీ సర్పంచ్ రాజేందర్, మాజీ ఐ సి బి ఎం ఎస్ చైర్మన్ సాయ రెడ్డి, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు గుపన్ పల్లి శంకర్, గ్రామ కమిటీ సభ్యుడు రజక సుదర్శన్, రజక సంఘ సభ్యులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం?



బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 14. బాన్సువాడ మండలంలో సి యు పి హై స్కూల్ ఆదర్శ కాలనీ దగ్గర ఉన్న ఐరన్ ఫోల్స్ విద్యుత్ స్తంభం గత కొన్ని సంవత్సరాల నుంచి ఉంది వర్షాల ప్రభావంతో అక్కడ స్కూల్ దగ్గర ఉండడంతో పిల్లలు అక్కడికి వెళ్లి తగులుతూ ఆడుతూ ఉంటారు ఈ వర్షం వలన షాక్ వచ్చి ప్రాణాలు పోయే అవకాశాలు ఉంటాయి ముందు జాగ్రత్తగా ఐరన్ విద్యుత్ స్తంభాన్ని ఇకనైనా అధికారులు తొలగించి వెంటనే సిమెంట్ స్తంభం వేయాలని ప్రజలు కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా అధికారులు పట్టించుకుని ఆ స్తంభాన్ని తొలగించాలని తెలియజేస్తున్నారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



సిరికొండ ఆగస్టు 14 (ప్రజా జ్యోతి) మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ మరియు తెలంగాణ ప్రభుత్వం సూచనలు జారీ చేసింది. దీంట్లో భాగంగా సిరికొండ మండల ప్రజలకు సిరికొండ ఎంపీడీవో కే ఆర్ మనోహర్ రెడ్డి కొన్ని సూచనలను తెలియజేశారు. అత్యవసరం ఉంటే తప్ప ఇంటి నుండి బయటకు రావద్దు. ఎవరైనా శిథిలావస్థలో ఉన్న ఇంటిలో ఉంటే అట్టివారిని ఖాళీ చేయించి గ్రామపంచాయతీ కార్యదర్శి తెలియజేయాలి. సిరికొండ మండలంలో భారీ వర్షాల గురించి సమాచారం ఏదైనా సమస్యలు ఉంటే ఈ కింది టోల్ ఫ్రీ నెంబర్ కు 08461234140 సంప్రదించాలని ఎంపీడీవో మనోహర్ రెడ్డి తెలిపారు.

## బ్రాహ్మణపల్లి తండాలో ఘనంగా తీజ్ వేడుకలు



మాచారెడ్డి ఆగస్టు 14.(ప్రజా జ్యోతి) మాచారెడ్డి మండల కేంద్రం బ్రహ్మణపల్లి తండాలో గురువారం గిరిజనుల సాంస్కృతిక పండుగ తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు గిరిజనుల కుల దేవతకు తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి మహిళలు, యువతులు సాంప్రదాయ నృత్యాలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. బంజారాల సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది తీజ్ పండుగని, తీజ్ అనగా గోధుమ మొలకలు అని అర్థం.ఈ పండుగను పెళ్ళి కాని అమ్మాయిలు శ్రావణ మాసంలో భక్తి శ్రద్ధలతో తొమ్మిది రోజులు అత్యంత వైభవంగా జరుపుకుంటారని గ్రామ పెద్దలు తెలిపారు.బుట్టలు నెత్తిన పెట్టుకొని గిరిజన మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆనందోత్సవాల మధ్య నృత్యాలు నిమర్జనం చేసారు . ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు యువకులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేరళ పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



నాగిరెడ్డిపేట్,ఆగస్టు14(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని కేరళ ప్రైవేట్ పాఠశాలలో గురువారం కృష్ణాష్టమి ముందస్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు.చిన్నికృష్ణులు ఉట్టికొట్టేందుకు పోటీపడ్డారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మల జిమ్మీ,ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన గృహప్రవేశానికి విచ్చేసిన మాజీ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

సిరికొండ ఆగస్టు 14 (ప్రజా జ్యోతి) నూతన గృహప్రవేశానికి విచ్చేసిన మాజీ ఆర్టీసీ చైర్మన్ గోవర్ధన్. సిరికొండ మండలం కొండూరు గ్రామంలో అన్నం నారాయణరెడ్డి నూతన గృహప్రవేశానికి పిలువగానే వచ్చిన మాజీ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాజిరెడ్డి జగన్, మండల పార్టీ అధ్యక్షుడు నారా బోయిన శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ తోట రాజన్న, సిరికొండ గ్రామ శాఖ అధ్యక్షుడు దువ్వూరు సంతోష్ రెడ్డి, గడ్కోల్ భూషణ్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు అన్సారి, తాళ్ల రామడ్గు గ్రామ శాఖ అధ్యక్షుడు మహేందర్, రామడ్గు సురేందర్, జంగిలోడి తాండ మాజీ సర్పంచ్ గంగాధర్, అన్నం మైపాల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గృహప్రవేశంలో పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం

బాల్కొండ ఆర్ సి ఆగస్టు 13 ప్రజా జ్యోతి నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలంలో ఎస్ జి టి యు భీంగల్ శాఖ సభ్యత్వ నమోదులో భాగంగా మండల ప్రాథమిక పాఠశాల సికింద్రాపూర్ పాఠశాలకు వెళ్ళినపుడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు కావాల్సిన ఆర్థిక వనరుల గురించి గ్రామ కమిటీ సభ్యులతో చర్చ జరుగుతుంది. అట్టి విషయాన్నీ గమనించిన మన సంఘ బాధ్యులు అదే గ్రామానికి చెందిన కర్క మహిపాల్ రెడ్డి కి తెలియజెసి వెంటనే ఎస్ జి టి యూనియన్ చొరవతో %=ο% 3000/- ఆర్థిక సహాయం అందజేయించడం జరిగింది కర్క మహిపాల్ రెడ్డికి పాఠశాల తరుపున ఎస్ జి టి యూనియన్ తరుపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

## పేద కుటుంబానికి ఆర్థిక సహాయం



కమ్మర్ పల్లి ఆగస్టు14 , ప్రజా జ్యోతి. కమ్మర్పల్లి మండలం చౌటుపల్లి గ్రామానికి చెందిన గడ్డం ధర్మేందర్ అనే నిరుపేద కుటుంబానికి కమ్మర్ పల్లి కి చెందిన గంగారెడ్డి 10,000,పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. వేముల గంగారెడ్డి తన సేవా మనసును చాటుకున్నారు.,వెంటనే స్పందించి ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. సహాయాన్ని ఎటువంటి ఆర్భాటం లేకుండా, మానవతా దృక్పథంతో అందించడం జరిగిందని తెలిపారు.

## బస్టాండ్ లో రెండు బస్సుల ఢీ

ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి, ఇందల్వాయి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో నిజామబాద్ నుండి వస్తున్న ఎలక్ట్రికల్ చార్జింగ్ బస్సును %స్త్ర, 16ౕ%2580 గల బస్సు మూల మరుతుండగా కామారెడ్డి నుంచి వచ్చే ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సు, %స్త్ర16ౕ, బఖ%3051గల బస్సు ఎలక్ట్రికల్ చార్జింగ్ బస్సు ను ఢీకొనడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు ఇది కేవలం డ్రైవర్ లా నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం జరిగిందని, ప్రజలు చెప్పుకుంటున్నారు, అర్ధరాత్రి ఇసుక మాఫియా డ్రైవర్లుగా నడిపించే కొందరి ని ట్రాక్టర్లను నడిపించే డ్రైవర్లని ఆర్టీసీ డ్రైవర్లుగా తీసుకొచ్చి ఆర్టీసీ బస్సులో పెట్టారని అలాంటి డ్రైవర్లు ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారని ప్రజలు చెప్పుకుంటున్నారు ఇకనైనా ఆర్టీసీ యాజమాన్యం స్పందించి డ్రైవర్లకు శిక్షణలు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు ప్రజల ప్రానాలతో ఆర్టీసీ డ్రైవర్లు ఆడుకోవద్దని ప్రజలు కోరుతున్నారు ఆర్టీసీ బస్టాండ్ లోనే ఇలా జరిగింది అంటే హైవేల పై ఇంకెల బస్సులను నడుపుతున్నారు యాజమాన్యం ఆర్టీసీ యాజమాన్యం ఒక్కసారి గమనించాలని ప్రజలు వాపోతున్నారు ఆర్టీసీలో డ్రైవర్లను తీసుకునే ముందు వారికి డ్రైవింగ్ వచ్చా రాదా అని కనుక్కొని తీసుకోవాలని ప్రజలు అంటున్నారు, ఇంకా ముందు ముందు ఆర్టీసీ బస్సులలో ప్రజలు ప్రయాణిస్తే ప్రజల పరిస్థితి ఏంటో ప్రజలకి అర్థం కావడం లేదు అని కొందరు ప్రజలు వాపోతున్నారు.

